
ఈవారం కథ



# మొదటి శత్రువు

◆ చింతా రాంబాబు ◆

**శోభనం గదిలోకి పాలగ్లాసుతో అడుగుపెట్టిన వీణని చూసి బలరామ్ బలవంతంగా నవ్వాడు.**

ఎంత మేనమామకూతురైనా ఆ క్షణంలో ఆమె అతనికొక కొత్త వ్యక్తిలాగానే కనిపించింది.

తెల్లటి దుస్తుల్లో మేలిమి ముత్యంలా మెరిసిపోతోంది. పట్టుకొంటే మాసిపోయేటంత శరీర మృదుత్వం. సన్నటి నడుం, ఎత్తైన వక్షద్వయం పాలరాతి బొమ్మలాంటి శరీరాకృతి.

ఆమె అందాన్ని క్షణంసేపు రెప్పవాల్చకుండా అలాగే చూశాడు.

ఎంతో పుణ్యం చేసుకొంటేనేగాని అంత అందమైన భార్య దొరకదనిపించింది.

వీణ అలాగే దూరంగా నిలబడిపోయింది.

అంతక్రితం ఇద్దరి మధ్య ఎంత చనువున్నా బలరామ్ రమ్మని పిల్చాకే వచ్చి అతని పక్కన కూర్చొంది.

కూర్చోగానే ఆమె తల్లో నుండి వచ్చిన మల్లెపూల వాసన బలరామ్‌కు మత్తు, హాయిని కలిగించేదిపోయి విపరీతమైన భయాన్ని కలుగజేసాయి.

క్షణంలో మొహంమంతా ముచ్చెమటలు పోసేశాయి.

"ఏమిటి బావ! పైన ఫాన్ తిరుగుతున్నా ఈ చెమటలు!" పైట చెంగుతో అతని మొహాన్ని తుడుస్తూ కంగారుగా అంది వీణ.

ఆ క్షణంలో ఆమె వంటి నుండి వచ్చిన అదోరకమైన సువాసనకి అరమోడ్పుతో కళ్ళు రెండూ మూతలు పడేదిపోయి, భయంగా బలరామ్ ఆమెకు దూరంగా జరిగాడు.

ఆ రాత్రి తనకొక అగ్ని పరీక్షలా కలవరపడిపోసాగాడు.

ఈ రాత్రి వీణబారి నుండి తప్పించుకోవడమెలాగ? డైరక్టుగా చెప్పేస్తే? విని తట్టుకోగలదా? అసలు ముందు చెప్పటానికి తనకు నోరు రావాలిగా! పోని ఈ ఒక్కరాత్రికి తనకు వంట్లో బాగోలేదని చెప్తే!

పక్కన వీణ వుందన్న సంగతే మర్చిపోయి బలరామ్ ఇలా ఆలోచించుకొంటూ పోసాగాడు.

బలరామ్ దోరణి వీణకి వింతగా తోచింది.

తన మీద కోపం వచ్చినప్పుడల్లా "మన పెళ్ళి కానీయ్! నీ పని చెప్తా"నంటూ బెదిరించేవాడు.

తనూ ఊరుకోకుండా "ఏంచేస్తావ్ ఏమిటి?" అంటూ ఇంకాస్త ఉడికించేది.

"ఏం చేస్తానా! పెళ్ళయ్యాక మనకు మొదటి రాత్రి అంటూ ఒకటి వుంటుంది తెలుసా?" అనేవాడు.

తను సిగ్గుపడకుండా "తెలుసు" అనేది.

"ఆ రాత్రి నిన్ను ముప్పతిప్పలు పెట్టి నీ చేత ముప్పై గ్లాసులు నీళ్ళు తాగిస్తా మళ్ళీ నన్ను 'బావ' అని పిలవవు పౌరుషంగా అనేవాడు.

అలాంటి బావ ఎందుకింత డల్‌గా తయారయ్యాడు?

"ఏమిటి బావ! అంత సీరియస్‌గా ఆలోచిస్తున్నావు?" బలరామ్ బుజం మీద చెయ్యి వేస్తూ అడిగింది వీణ.

"అబ్బే! అదేం లేదే!" తడబడ్డాడు బలరామ్.

"ఏం లేదా! మరి ఫస్ట్‌నైట్ ఇలాగేనా ఉండేది?" అతని జుట్టును సవరిస్తూ అంది వీణ.

"ఎలా ఉండాలి మరి?" మొహం మీదికి తెచ్చిపెట్టుకొన్న నవ్వుతో అన్నాడు బలరామ్.

"అది కూడా నేనే చెప్పాలా! ఏం మగాడివి బావ!"

వీణ మాటల్లోని కవ్వింపు బలరామ్ గుండె 'గుబేల్' మనిపించింది.

ఇంక తనపని అయిపోయిందనుకొన్నాడు.

"పోనీలే, అది కూడ నేనే చెప్తాను. నీకు గుర్తుందా బావ? నా మీద కోపం వచ్చినప్పుడల్లా మన మొదటి రాత్రి నన్ను ముప్పతిప్పలు పెట్టి నా చేత ముప్పై గ్లాసులు నీళ్ళు తాగిస్తానని బెదిరించేవాడివి. గదిలోకొచ్చి

●●●

**ఎంతో పుణ్యం చేసుకుంటేనే గాని అంత అందమైన భార్య దొరకదు**

●●●

●●●

## ఆమె ఒడిలో తల పెట్టుకుని తనివితీరా ఏడ్వాలనిపించింది.

●●●

అరగంట దాటిపోయింది. ఇంకా ఒక్క గ్లాసు నీళ్ళు కూడ తాగలేదు" బుగ్గలు ఎరుపెక్కుతుండగా తలొంచుకొంటూ అంది వీణ.

బలరామ్‌కు ఆ క్షణంలో తల గోడకేసి కొట్టుకొని చచ్చిపోవాలనిపించింది.

"సారీ వీణా! పొద్దుటనుండీ నాకు తలంతా విపరీతమైన పోటుగా ఉంది" అన్నాడు మొహం పక్కకి తిప్పుకొంటూ.

"మరా సంగతి గదిలోకి రాగానే ఎందుకు చెప్పలేదూ?" కోపంగా అని వీణ జండుబామ్ సీసా కోసం వెతికేస్తుంటే బలరామ్ వద్దని వారించాడు.

"నీ మొహం చూడగానే అనుకొన్నాను బావ. ఈ రోజు నీకేదో వంట్లో నలతగా ఉండి వుండాల..." అంది వీణ అతని తలకింద దిండుని సరిజేస్తూ.

"అవును వీణా! జ్వరం వచ్చినట్టుగా కూడా ఉంది" అన్నాడు బలరామ్ ఆమెను ఇంకాస్త బెదరకొడ్తూ.

"నిజమా! ఏది నన్ను పట్టుకు చూడనీ" అంటూ అతని వళ్ళంతా తడిమి చూసి "అవును బావ! వళ్ళు కాస్త వేడిగానే ఉంది. ఉండు అమ్మతో చెప్పివస్తాను" బేలగా లేవబోతుంటే బలరామ్ ఆమెను బలవంతంగా కూర్చో బెట్టాడు.

దిగాలుపడ్డ వీణ మొహం చూస్తుంటే ఆమె మీద బలరామ్‌కు విపరీతమైన జాలి వేసింది. ఇంతకన్నా తనేం చెయ్యలేని అశక్తుడు మరి.

"మన ఫస్ట్‌నైట్ ఇలా వేస్ట్ అయిపోతున్నందుకు బాధపడుతున్నావా వీణా?" అడిగాడు బలరామ్ ఆమె చేతిమీద చెయ్యివేస్తూ.

"ఛ ఛ! అదికాదు బావ! పాపిష్టిదాన్ని నేనొక తప్పు చేశాను" కళ్ళల్లో నీళ్ళు నిండుతుండగా అంది వీణ.

విస్మయంగా చూశాడు బలరామ్.

"అవును బావ! పురోహితుడు శోభనానికి ఈ రోజు కన్నా మనిద్దరి పేరు బలాల మీద ఇంకో నెల తర్వాత మంచి ముహూర్తాలు ఉన్నాయని చెప్పినప్పుడు ఇంకా నీకు దూరంగా ఉండటం ఇష్టంలేక అమ్మతో దెబ్బలాడి ముందుగానే పెట్టించేశాను ముహూర్తం పురోహితుడి మాట విననందుకే నీకిలా బాగోకపోవడమేమో" వెక్కిళ్ళ మధ్య అంది వీణ.

బలరామ్ గుండెనెవరో కత్తిపెట్టి కెలికినట్టయిపోయింది. ఒక్కసారి ఆర్తిగా వీణను గుండెలకి హత్తుకోవాలనిపించింది. మళ్ళీ వెంటనే ఆ ఆలోచన్ని బలవంతాన అణచి మౌనంగా విని ఊరుకొన్నాడు.

"కాస్త రిలీఫ్‌గా ఉంటుంది. ఈ పాలు తాగుబావ!" కళ్ళు తుడుచుకొని బలరామ్‌చేత బలవంతంగా పాలు తాగించింది వీణ.

అందులోనె తను కూడ రెండు గుక్కలు మిగుల్చుకొని తాగింది.

బలరామ్ వద్దని వారించినా వినకుండా అతని తల నొక్కుతూ కూర్చొంది.

బలరామ్ ప్రాణానికి హాయిగా ఉన్నట్లనిపించింది.

చూస్తుండగానే మెల్లిగా నిద్రలోకి జారిపోయాడు.

మరునటిరోజు అమ్మలక్కలు ఎవరెన్ని ప్రశ్నలు వేసినా వీణ చిరునవ్వే వాళ్ళకి సమాధానం. ఎక్కాడ ఎవరికీ చిక్కలేదు. రాత్రి కార్యక్రమం సవ్యంగా జరిగిపోయినట్టే నటించింది.

అది గమనించిన బలరామ్‌కు వీణ మీద ప్రేమ ఉప్పెనలా పొంగుకొచ్చింది.

ఒక్కసారి ఆమె వొడిలో తల పెట్టుకొని తనివితీరా ఏడ్వాలనిపంచింది కూడ.

అసలు తన ఈనాటి దిగజారుడి స్థితికి తన ఫ్రెండ్సే కారణం.

మొదటి రాత్రి జరిపే ఆ తంతులో మగవాడు ఏ మాత్రం ఫెయిల్ అయినా ఆ విషయం భార్య జీవితాంతం మర్చిపోదని!

అలాంటి భర్తను గౌరవించటం సంగతి అటుంచి అసలు కేరే చెయ్యదని!

పెళ్ళయిన మూడోరోజే తమ మిత్రుడు సుబ్బారావు పెళ్ళాం పాలేరుతో లేచిపోవడానికి కారణం సుబ్బారావు చేతకాని తనమేనని!

ఇలా రకరకాలుగా తనను ఎంత భయపెట్టాలో అంత భయపెట్టారు.

(తను డిగ్రీ అయితే చదువుకొన్నాడు కాని ఈ సెక్సు గురించి ఓనమాలు కూడా తెలియవు. పైగా బుక్స్ చదివే అలవాటు కూడ లేదు.)

కార్యంగదిలో భార్యదగ్గర 'బ్బెబ్బెబ్బె' అన్న ప్రతీ భర్తకీ సుబ్బారావు గతే పడుతుందని ముందుగానే ఆ విషయంలో కొద్దోగొప్పో ఎక్స్‌పీరియన్స్ సంపాదించుకోవడం మంచిదని, వాళ్ళే ఒకామెను కుదర్చటం కూడ జరిగింది.

ఆ రాత్రి లాడ్జి గదిలో కూర్చొన్న తను ఆమెకేసి చూడటం మానేసి భయంగా గది నాలుగు గోడలకేసి చూడసాగాడు.

అది గమనించి ఆమె విసుగ్గా "అరగంట నుంచీ ఆ గోడలనె చూస్తున్నావు. వాటిని చూస్తే ఏమొస్తుంది? ఇటు నా వైపుకి చూడు" అంటూ తన కళ్ళ ముందే వంటిమీదున్న బట్టలు ఒక్కొక్కటి ఊడదీసి పక్కన పడెయ్యసాగింది.


తనలాగే గుడ్లప్పగించి చూడసాగాడు.


ఆమె అలాగే నగ్నంగా మంచం వరకూ నడిచివెళ్ళి, మీదికి దుప్పటి లాక్కొని పడుకొంది.

ఆమె నాస్థితిలో చూసిన తనకు వళ్ళంతా ఏవో కంపనాలు! వణకు!

గొంతు తడారిపోయి, గొంతులో ఏదో అడ్డుపడినట్టుగా అయిపోయింది.







తన పరిస్థితేమిటో ఆమె ఇట్టే పసి కట్టేసింది.

"ఇలా రావడం నీకిదే మొదటిసారి కదూ?" విలాసంగా రెండు చేతులూ తలకింద పెట్టుకొంటూ అడిగింది.

ఆమె ముందు బయటపడిపోవటం ఇష్టంలేక "లేదు. ఇలా రావడం నాకలవాటే" బింకంగా అన్నాడు తను.

"అలాగైతే రా మరి" కవ్వింపుగా అంటూ కాలితో మీదనున్న దుప్పటిని ఒక్క తన్ను తన్నింది.

తుప్పటి వెళ్ళి కింద పడింది.



వడ్డించిన విస్తరి ముందు కూర్చొన్నట్టుగా అయింది తన పరిస్థితి.

ఏది ముందు, ఏది వెనుక తినాలో తెలియక తత్తరపడిపోయాడు.

తన గుండె చప్పుడు ఆమెకు వినిపిస్తుందేమోనని ఆమెకు దూరంగా జరగబోయాడు.

అంతే! ఒక్కసారి ఆమె రెండు చేతులతో తనని గట్టిగా చుట్టేసింది.

ఉక్కిరిబిక్కిరి అయిపోయాడు.

ఇలా ముక్కు మొహం తెలియని వ్యక్తితో ఈ వ్యవహారం అంత తేలికైన విషయం కాదని గ్రహించాడు.

ఆమె పట్టు విడిపించుకొంటూ "నీ పేరేమిటి?" అన్నాడు ఊపిరి పీల్చుకొంటూ.

"శ్రీదేవి. బాగుందా?" గట్టిగా నవ్వింది.

ఆ నవ్వు పిడుగు పడినట్టు, ఉరుము ఉరిమినట్టు బయంకరంగా ఉంది.

"నా పేరు అడగటానికి నీకు ముప్పావు గంట టైము పట్టింది. ఇంకా నీకు మిగిలింది పావుగంట మాత్రమే. త్వరగా నీ పని ముంగించుకొని వెళ్ళు స్వామీ!" కాస్త చిరాగ్గానే అందామె.

మాట తీరులో కాని, ప్రవర్తనలో కాని ఏమాత్రం సున్నితంలేని ఆమె దగ్గర తను ఘోరంగా వైఫల్యం చెందాడు.

తనను తాను సరిగ్గా అంచనా వేసుకోడానికి ఇంకో ఆమె దగ్గరికెళ్ళి ఇలాగే భంగపడడం జరిగింది.

వరుసనే రెండు వైఫల్యాలు చవిచూసిన తను తన ఫ్రెండ్సు భయపెట్టినట్టుగానే ఇంకా తను సంసార సుఖానికి పనికిరాడని తేలిపోయింది.

బయటకి చెప్పుకోలేని పరిస్థితి. ఇదే కారణం వీణ జీవితాన్ని కూడ నాశనం చేసింది.

రెండో రోజు రాత్రి "రాత్రి నిన్ను చాలా నిరాశపర్చాను కదూ వీణా!" ఆర్తిగా అన్నాడు బలరామ్ వీణ చేతిని అందివుచ్చుకొంటూ.

"ఛ! అదేం లేదు బావ!" చెరగని చిరు నవ్వుతో అంది వీణ.

నమ్మకం కుదరని బలరామ్ "నిజంగా!" అన్నాడు.

"నిజం బావ! నీ మీద ఒట్టు. అసలు మనం మొదటిరాత్రి, మొదటి రాత్రి అని ఎదురుచూస్తాం కాని చాలామందికి ఆ మొదటిరాత్రి అనలేమీ జరగదట."

బలరామ్ నిశ్చేష్టుడయ్యాడు. తనను నెల్లాళ్ళ నుండి భయపెట్టి చూపిన మొదటి రాత్రిని వీణ క్షణంలో కొట్టిపారేసింది.

ఆ ఒక్క చిన్నమాట బలరామ్‌కు ఎక్కడాలేని బలాన్ని చేకూర్చింది.

నిరాశా, నిస్పృహాల మధ్య వీణ ఓ ఆశాకిరణంలా కనిపించింది.

ఇలాంటి ఆమె దగ్గర తన సమస్యను చెప్పకుంటే తప్పవట్టదనిపించింది.

మెల్లిగా వీణ వొడిలో తలదాచుకొంటూ ఆనాటి తన రెండు వైఫల్యాల గురించి చెప్పేశాడు బలరామ్.

అంతా విన్న వీణ ఫక్కున నవ్వింది.

"మీ మగవాళ్ళంతా ఇంతే బావ! రోడ్డుమీద వెళ్ళే అమ్మాయిలకేసి బడాయి ఫోజులు కొట్టమంటే కొడ్తారు కాని ఇలా అసలు విషయానికొచ్చేసరికి నిజంగానే 'బ్బేబ్బే' అన్నమాట."

బలరామ్ సిగ్గుపడ్డాడు.

"బావ! పాతిక ఎకరాల పొలాన్ని కట్టుబాటు కివ్వకుండా ఇంకొకరి సహాయం కూడా లేకుండా సాగు చేసుకొంటున్న ఏకైక వ్యక్తివి, మీ ఊరు మొత్తంలో నువ్వొక్కడివేనని! అలాగే పొలం పనులు చేసుకొనె వాడికి చదువెక్కడ అబ్బుతుందని ఎవరెంత నిరుత్సాహపర్చినా పట్టుదలతో చదివి డిగ్రీ ఫస్టుక్లాసులో పాసైన మగాడివని ఈ నెల్లాళ్ళల్లో ఒక్కసారైనా గుర్తు చేసుకొన్నావా? చేసుకొని ఉండవు. ఉంటే వాటి ముందు ఇదెంత అల్పమైన విషయమో నీకు బోధపడి ఉండేది..."

బలరామ్ మంత్రముగ్ధుడిలా వినసాగాడు.

"పోనీలే బావ! నీ అశక్తతకి అసలు కారణం చెప్పమంటావా?" నవ్వాపి సీరియస్‌గా అంది వీణ.

చెప్పమన్నట్టుగా తలూపాడు.

"భయం!"

సాలోచనగా ఆమెకేసి చూశాడు బలరామ్.

"అవును బావా! జీవితంలో అన్ని విషయాల్లో లాగానే ఇక్కడ కూడ నీ మొదటి శత్రువు భయమే. తప్పు పని చేసే వారికీ, దొంగచాటుగా చేసేవానికీ మనసులో ఎవరైనా చూస్తారేమో, వస్తారేమో అన్న భయం ఉంటుంది. ఆ భయం ఉన్నప్పుడు మనిషి అశక్తుడైపోతాడు. నీకూ అదే జరిగింది."

ఇప్పుడు వీణ చెప్తున్నదానికీ, అప్పటి తన పరిస్థితికీ రెండింటికి బేరీజు వేసుకోసాగాడు బలరామ్.

అతనిలో ఉన్న భయం దాదాపు చాలావరకూ పటాపంచలైపోయింది.

క్షణాల్లో అతని శరీరంలో నూతనోత్సాహం ఉరకలు వెయ్యడం ప్రారంభించింది.

●●●

**ఆమెనాస్థితిలో చూసిన తనకు వళ్ళంతా ఏవో కంపనాలు.**

●●●

"థాంక్యూ వీణా! నీ మేలు మరువను ఆరాధనగా చూస్తూ వీణ చేతివేళ్ళను ముద్దుపెట్టుకొన్నాడు బలరామ్.

ఆ చిన్న ముద్దుకే వీణ వళ్ళు పలకరించిపోయింది. కళ్ళు రెండూ అరమోడ్పులయ్యాయి.

అది గమనించిన బలరామ్ మరింత ఉత్సాహంతో గట్టిగా ఆమె పెదాలు రెండూ చుంబించాడు.

"అబ్బ! ఉండు బావ! అంత తొందరేం?" బలరామ్‌ను చేత్తో దూరంగా నెట్టేస్తూ అంది వీణ.

ఆమెను మరింతగా చుట్టేస్తూ "ఉహు" అన్నాడు బలరామ్.

"ప్లీజ్ బావ! నాకేమిటోగా ఉంది. చాలా దాహంగా కూడ ఉంది. నీళ్ళు తాగాలి" ప్రాధేయపూర్వకంగా అంటూ లేచి నిలబడింది వీణ.

"చూశావా వీణా! అప్పుడే నా పందెంలోని ముప్పై గ్లాసుల్లో ఒక గ్లాసు తగ్గిపోయింది" గర్వంగా చూస్తూ అన్నాడు.

"ఒకటి కాదు బావ! రెండు" కూజాలోని నీళ్ళు గ్లాసులోకి వంచుకొని 'గటగటా' తాగుతూ అంది వీణ.

ఓ రెండు నిముషాలు సేదదీర్చుకొన్నాక "లైటు తీసెయ్యనా బావ?" అడిగింది వీణ.

"తీసేస్తే ఎలా! నాకసలే కొత్త" చిలిపిగా అన్నాడు బలరామ్.

"ఆ పనికి లైటు అవసరం లేదు బావ. నీకెందుకు నేను చెప్తానుగా" వీణ కూడా చిలిపిగా సమాధానం చెప్తూ లైటు 'ఆఫ్' చేసింది.

వచ్చి పక్కన పడుకొన్న వీణ వంటి వాసన, తల్లోని మల్లెపూల వాసన ఈసారి బలరామ్‌కు భయాన్ని కలుగజెయ్యలేదు.

విపరీతమైన మోహాన్ని, కోరికని కలుగజేశాయి.

తమకంగా ఆమె గొంతు నుండి గుండెలవరకూ ముద్దులతో తడిపేశాడు.

బలరామ్ చేష్టలకు మెలితిరిగిపోతూ అంది వీణ "అబ్బ, పో బావ! నన్ను మరీ కంగారు పెట్టేస్తున్నావ్. గొంతు తడారిపోతోంది కూడ."

మళ్ళీ నీళ్ళా!" కోపంగా అరచినంత పని చేశాడు బలరామ్.

"పోనీ, వద్దులే బావ!" బలరామ్ తలను గుండెలకు హత్తుకొంటూ అంది వీణ.

అదే అదనుగా బలరామ్ తన చెయ్యిని తీసికెళ్ళి ఆమె గుండెల మీద వేశాడు.

అందుకు వీణవైపు నుండి ఎలాంటి అభ్యంతరం రాలేదు.

ఆమె జాకెట్‌ను పక్కకి తొలగించి నగ్నంగా వున్న ఆమె ఎత్తైన గుండెలని తడిమిచూడాలన్న కోరిక ఒకపక్క, అదే క్షణంలో ఆ జాకెట్ హుక్స్ ఊడతీయటానికి ఏదో తెలియని జంకు, సిగ్గు!

అతని వెనుకంజని గమనించిన వీణ ఇంకా ఏమాత్రం ఆలస్యం చెయ్యకుండా అంది "ఎందుకు బావ, సిగ్గుపడుతున్నావ్? ఈ గదిలో ఉంది మనిద్దరమే. నీకు ఎవరైనా వస్తారేమో, చూస్తారేమోనన్న భయం లేదు. అంతేకాదు నా శరీరం మీద నీకు సర్వాధికారాలు ఉన్నాయి. సంకోచం వదిలేయ్."

అంతే! క్షణాల్లో వీణ జాకెట్, బ్రా రెండూ బలరామ్ చేతుల్లోకి ఊడి వచ్చాయి.

అలిసి పక్కకి తిరిగి పడుకొన్న బలరామ్ మెడ మీద ముద్దుపెట్టుకొంటూ అంది వీణ.

"నీళ్ళా! మన పందెంలో నీళ్ళు నీ చేత తాగిస్తానని ఉంది కాని, నేను తాగుతానని లేదుగా" చటుక్కున వీణకేసి తిరుగుతూ అన్నాడు బలరామ్.

"అబ్బ! పోనీయ్ బావ! వెధవ పందెం. చూడు, చెమటతో నీ వళ్ళంతా ఎలా తడిసిపోయిందో" మంచం మీద పడివున్న తన చీర కొంగుతో బలరామ్ మొహాన్ని తుడుస్తూ అంది వీణ.

లేచి గ్లాసులోకి నీళ్ళు వంచుకు తాగుతున్న వీణకేసి చూస్తూ "రెండు గ్లాసులా? మూడు గ్లాసులా?" పట్టు విడవకుండా అడిగాడు బలరామ్.

అప్పటికే రెండు గ్లాసులు ఖాళీ చేసిన వీణ అతని ముందు ఓడిపోవడం ఇష్టంలేక "అబ్బే! ఒక్కటే బావ!" టక్కున అంది. ●